TGTEL/26/A4015

# తెలంగాణ మంజీరా

సామాన్యుని చేతిలో అక్షర అస్త్రం తెలంగాణ మంజీరా

హైదరాబాద్ 02 ఎడిటర్ : సత్యనారాయణ 02 శుక్రవారం అక్టోబర్ 2026 పేజీలు 4 సంపుటి:01 సంచిక : 146 తెలుగువారి పత్రిక..... మీ కోసం

## విజయ్‌ను అమెరికా అధ్యక్షుడిగాను ఆ జ్యోతిష్కుడు చేయవచ్చు: కనిమొళి

02

# రేవంత్ రెడ్డి ఏ పార్టీలో కాలు పెడితే ఆ పార్టీ మటాష్

**తెలంగాణ మంజీరా న్యూస్ :**

రేవంత్ రెడ్డికి ఒక గొప్ప చరిత్ర ఉంది.. ఆయన ఏ పార్టీలో కాలు పెడితే ఆ పార్టీ మటాష్ అయితదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జోస్యం చెప్పారు. ఆర్మూర్ నియోజకవర్గానికి చెందిన బీజేపీ, కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. తెలంగాణ భవన్‌లో కేటీఆర్ వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి తెలంగాణలో తెలుగుదేశంను బొందపెట్టి పోయిండు.. తెలంగాణలో తెలుగు దేశంను మొత్తం ఆ పార్టీనే లేకుండా చేసి అడుగు నాశనం చేసి పోయిండు. అక్కడికెళ్లి ఇయ్యాళ్ల కాంగ్రెస్‌లకు వచ్చిండు. దీన్ని కూడా కచ్చితంగా మళ్లీ ఒక 25-30 ఏండ్లు ఎవడూ ఓటేయకుండా చేసే పోతడు. కాంగ్రెస్ మరిపించి.. మొత్తం నాశనం చేసే పోతడన్నారు కేటీఆర్ .నేతన్నకు బీమా అనే పథకం పెట్టినం. ఎవరన్నా నేత కార్మికుడు చనిపోతే రూ.6 లక్షలు రైతు బీమాలాగే పెట్టినం. మేమంతా కలిసి చేసినం. దాని గురించి ఏమైనా చెప్తడేమో చూసినం. ఆగిపోయింది మళ్లీ షురూ చేస్తా అని చెప్తడేమో అనుకున్నం.. దాని గురించి మాట లేదని కేటీఆర్ అన్నారు. బతుకమ్మ చీరలు బంద్ అయినయ్. అవి మళ్లీ అక్కడ పెడ్తడేమో చెప్తడేమో అనుకున్నం. దాని గురించి ముచ్చట లేదు. అక్కడ నీళ్లిచ్చే పథకం బంద్ అయింది.. దాని గురించి ఏమైనా చెప్తడేమో అనుకున్నం. ఏం లేదు.. మళ్లీ గదే పుక్కిటి పురాణం. ఇక్కడ చేసిన కథలే అక్కడ కూడా చేయడం. ఈ పాటి అందానికి అక్కడికి పోయి మీటింగ్ పెట్టాల్నా అని చురకలంటించారు. అదేదో ఇక్కడనే మైక్ ముందు ఒర్లితే అయిపోతుండేనన్నారు.రేవంత్ రెడ్డి అక్కడికిపోయి ఏదో దండయాత్రకు పోయినట్టు.. ఒక ముఖ్యమంత్రి, ఒక పీసీసీ ప్రెసిడెంట్, ఆరుగురు మంత్రులు, 30 మంది ఎమ్మెల్యేలు.. ఏదో శత్రు దేశం మీద దండయాత్రకు పోయినట్టు పోయారు.. మళ్లీ పేరేమో నల్లమల పులి.. ఎక్కడన్నా నల్లమల పులి 4000 పోలీసులను పెట్టుకోని పోతడా.. అంతమందిని కాపాలా పెట్టుకోని పోయిటోడివి.. నువ్వు పులివా.. నువ్వు నల్లమల పులివి కాదు.. చంద్రబాబు దగ్గర పిల్లి నువ్వు.. అని చురకలంటించార

## మా ఆస్తులు.. మీ ఆస్తులు.. విచారణకు సిద్ధమా

## సీఎం రేవంత్‌కు కేటీఆర్ సవాల్!

- రేవంత్‌కు కేటీఆర్ బహిరంగ సవాల్
- రెండు కుటుంబాల ఆస్తులపై విచారణకు డిమాండ్
- సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాలని కోరిన కేటీఆర్
- తప్పు తేలితే శిక్షకు సిద్ధమన్న కేటీఆర్
- ప్రభుత్వ హామీలపై పోరాటం కొనసాగిస్తామన్న కేటీఆర్

**తెలంగాణ మంజీరా న్యూస్ :**

తెలంగాణ రాజకీయాల్లో ఆస్తుల వ్యవహారం మరోసారి వేడెక్కింది. సీఎం రేవంత్‌రెడ్డికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బహిరంగ సవాల్ విసిరారు. తమ కుటుంబ ఆస్తులతో పాటు రేవంత్‌రెడ్డి కుటుంబ ఆస్తులపైనా సుప్రీంకోర్టు లేదా హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని కోరారు. ఈ విచారణలో తమ తప్పు తేలితే ఎలాంటి శిక్షకైనా సిద్ధమని కేటీఆర్ ప్రకటించారు. సిరిసిల్ల పర్యటనలో సీఎం రేవంత్‌రెడ్డి తమ కుటుంబ ఆస్తులపై చేసిన ఆరోపణలకు కేటీఆర్ స్పందించారు. వ్యాపారం చేయడం తప్పా? అని ప్రశ్నించారు. తాను 2006లో హోటల్ వ్యాపారం ప్రారంభించానని చెప్పారు.

## ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఇకపై సూపర్ ఇంటెలిజెన్స్..

**తెలంగాణ మంజీరా న్యూస్ :**

పేరు మారుస్తూ ట్రంప్ ఉత్తర్వులు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (కృత్రిమ మేధ) పేరును సూపర్ ఇంటెలిజెన్స్‌గా మారుస్తూ ఒక కార్యనిర్వాహక ఉత్తర్వుపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మంగళవారం సంతకం చేశారు. ఏఐ భద్రతపై పెరుగుతున్న ఆందోళనల మధ్య ఏఐ పరిశ్రమ అగ్రశ్రేణి అధికారులు శ్వేతసౌధంలో ట్రంప్‌ను కలిశారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఇకపై సూపర్ ఇంటెలిజెన్స్.. పేరు మారుస్తూ ఉత్తర్వులువాషింగ్టన్, సెప్టెంబర్ 30: ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (కృత్రిమ మేధ) పేరును సూపర్ ఇంటెలిజెన్స్‌గా మారుస్తూ ఒక కార్యనిర్వాహక ఉత్తర్వుపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మంగళవారం సంతకం చేశారు. ఏఐ భద్రతపై పెరుగుతున్న ఆందోళనల మధ్య ఏఐ పరిశ్రమ అగ్రశ్రేణి అధికారులు శ్వేతసౌధంలో ట్రంప్‌ను కలిశారు.నియంత్రణలు, అంతర్గత ఆడిట్‌లను మెరుగుపర్చడానికి అంగీకరిస్తూ నైతికంగా కట్టుబడి ఉండే ఒప్పందంపై సంతకం చేసిన కొన్ని గంటల తర్వాత ఏఐ పేరు మారుస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి.

## మమతా వర్గానికి సుప్రీంలో చుక్కెదురు...

## రూ.804 కోట్ల ఖాతాలపై పిటిషన్ కొట్టివేత

- స్తంభింపజేసిన టీఎంసీ ఖాతాలపై మమతా వర్గం పిటిషన్ కొట్టివేత
- బ్యాంకు ఖాతాల్లో ఉన్న రూ. 804 కోట్ల నిధులపై విచారణ
- హైకోర్టు ఉత్తర్వుల్లో జోక్యం చేసుకోలేమని స్పష్టం చేసిన సుప్రీంకోర్టు
- పార్టీలో వర్గపోరు తేలేవరకు నిధులపై నిర్ణయం కష్టమన్న ధర్మాసనం
- కేసు విచారణను వేగవంతం చేయాలని కలకత్తా హైకోర్టుకు

**తెలంగాణ మంజీరా న్యూస్ :**

పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ నేతృత్వంలోని తృణమూల్ కాంగ్రెస్ వర్గానికి సుప్రీంకోర్టులో చుక్కెదురైంది. స్తంభింపజేసిన నాలుగు బ్యాంకు ఖాతాలను వినియోగించుకునేందుకు అనుమతి ఇవ్వాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌ను సర్వోన్నత న్యాయస్థానం గురువారం తోసిపుచ్చింది. ఈ ఖాతాల్లో సుమారు రూ. 804 కోట్ల మేర నిధులు ఉన్నట్లు సమాచారం.జస్టిస్ ఎం.ఎం. సుందరేశ్, జస్టిస్ పి.బి. వరాలేలతో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టింది

మిగతా 2 లో

## వచ్చే ఎన్నికల వరకు రేవంత్ రెడ్డి, మహేశ్ గౌడ్ కలిసి ఉంటారా : జీవన్ రెడ్డి

- వచ్చే ఎన్నికల వరకు రేవంత్, మహేష్ కలిసి ఉంటారా అని జీవన్ రెడ్డి ప్రశ్న
- వీళ్ల జోడీ మళ్లీ అధికారంలోకి వస్తుందని గొప్పగా చెప్పుకుంటున్నారని ఎద్దేవా
- మల్కాజ్ గిరి ఎంపీ స్థానంలో ఉన్న ఒక్క ఎమ్మెల్యే స్థానం కూడా గెలవలేదని వ్యాఖ్య

**తెలంగాణ మంజీరా న్యూస్ :**

తెలంగాణ రాజకీయాల్లో బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి జీవన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు కలకలం రేపుతున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ రాజకీయ భవిష్యత్తును ప్రశ్నిస్తూ ఆయన చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి. వచ్చే ఎన్నికల వరకు రేవంత్ రెడ్డి, మహేశ్ కుమార్ గౌడ్ జోడీ ఉంటుందా? అని సూటిగా ప్రశ్నించారు. వీరి జోడీ మళ్లీ అధికారంలోకి వస్తుందని వీళ్లు గొప్పగా చెప్పుకుంటున్నారని... వీళ్లు ఎన్ని రోజులు కలిసుంటారో వీళ్లకే తెలియదని ఎద్దేవా చేశారు. ఈయన పీసీసీ ప్రెసిడెంట్ గా ఉంటాడో లేదో ఆయనకు తెలియదని... ఆయన సీఎంగా ఉంటాడో లేదో ఈయనకు తెలియదని అన్నారు. మీ జోడీ, మీ పేర్లు చూసి జనాలు ఓట్లు వేసినట్టయితే... 2023 ఎన్నికల్లో మల్కాజ్‌గిరి పార్లమెంట్ స్థానంలో 7 నియోజకవర్గాలుంటే ఒక్కటైనా గెలిచావా రేవంత్ రెడ్డి? అని ప్రశ్నించారు.. వీరి జోడీ మళ్లీ అధికారంలోకి వస్తుందని వీళ్లు గొప్పగా చెప్పుకుంటున్నారని... వీళ్లు ఎన్ని రోజులు కలిసుంటారో వీళ్లకే తెలియదని ఎద్దేవా చేశారు. ఈయన పీసీసీ ప్రెసిడెంట్ గా ఉంటాడో లేదో ఆయనకు తెలియదని... ఆయన సీఎంగా ఉంటాడో లేదో ఈయనకు తెలియదని అన్నారు. మీ జోడీ, మీ పేర్లు చూసి జనాలు ఓట్లు వేసినట్టయితే..

## లోకేశ్‌పై రాజ్‌దీప్ సర్దేశాయ్ ప్రశంసలు..

## ఇతర నేతలు ఆదర్శంగా తీసుకోవాలని సూచన

- కొచ్చిలో జరిగిన ఓ కార్యక్రమంలో లోకేశ్‌ను ఇంటర్వ్యూ చేసిన రాజ్‌దీప్
- స్క్రిప్ట్ లేకుండా కఠిన ప్రశ్నలకు సూటిగా బదులిచ్చారని కొనియాడిన వైనం
- చాలా స్పష్టంగా సమాధానాలు ఇచ్చారని ప్రశంస

**తెలంగాణ మంజీరా న్యూస్ :**



సీనియర్ జర్నలిస్ట్ రాజ్‌దీప్ సర్దేశాయ్.. ఆంధ్రప్రదేశ్ మంత్రి, టీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేశ్‌పై ప్రశంసలు కురిపించారు. తాను చేసిన ఇంటర్వ్యూలో లోకేశ్ వ్యవహరించిన తీరును ఆయన ప్రత్యేకంగా అభినందించారు. కఠినమైన ప్రశ్నలకు కూడా ఎలాంటి స్క్రిప్ట్ లేకుండా సూటిగా, స్పష్టంగా సమాధానాలు ఇచ్చారని కొనియాడారు.కొచ్చిలో జరిగిన ఇండియా టుడే సౌత్ కాంక్లేవ్‌లో రాజ్‌దీప్ సర్దేశాయ్.. మంత్రి లోకేశ్‌ను ముఖాముఖి ఇంటర్వ్యూ చేశారు. ఈ సందర్భంగా ఏపీ అభివృద్ధి, జాతీయ రాజకీయాలు, ఇతర అంశాలపై పలు ప్రశ్నలు సంధించారు. ఇంటర్వ్యూ చివరలో రాజ్‌దీప్ మాట్లాడుతూ... మీరు అడగబోయే ప్రశ్నల జాబితా ముందే ఇవ్వండి అని అడగని నాయకులను ఇంటర్వ్యూ చేయడం ఎప్పుడూ సులభంగా ఉంటుందని అన్నారు. ఈ ఇంటర్వ్యూపై లోకేశ్ సోషల్ మీడియా వేదికగా నిన్న స్పందించారు. ఈ చర్చలో దేశం గురించి, రాష్ట్రం గురించి, పాలన గురించి, భవిష్యత్ ప్రణాళికల గురించి మాట్లాడినట్టు వెల్లడించారు. ఎలాంటి స్క్రిప్ట్ అవసరం లేకుండానే రాజ్‌దీప్ అడిగిన అన్ని ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చానని తెలిపారు.అందుకు రాజ్ దీప్ నేడు సోషల్ మీడియా ద్వారా స్పందించారు. ఇంటర్వ్యూలో అడిగే ప్రశ్నలపై గతంలో నాయకులందరూ ఇలాగే ఉండేవారని, కానీ ఇప్పుడు అది చాలా అరుదుగా మారిందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ విషయంలో ఇతర నేతలు మిమ్మల్ని ఆదర్శంగా తీసుకుంటారని భావిస్తున్నాను అంటూ రాజ్‌దీప్ మంత్రి లోకేశ్ కు కితాబిచ్చారు.

# విజయ్‌ను అమెరికా అధ్యక్షుడిగాను ఆ జ్యోతిష్కుడు చేయవచ్చు: కనిమొళి

**తెలంగాణ మంజీరా న్యూస్ :**

చెన్నై: తమిళనాడు సీఎం విజయ్‌ను, డీఎంపీ ఎంపీ కనిమొళి తీవ్రంగా విమర్శించారు. కొత్త సచివాలయం ప్రతిపాదనపై వ్యంగ్యంగా వ్యాఖ్యలు చేశారు. విజయ్‌ను అమెరికా అధ్యక్షుడిని చేసే ప్రణాళికలు కూడా ఆ జ్యోతిష్యుడికి ఉన్నాయేమోనని ఆమె అన్నారు. (ఖుఅఅఎశీఓష్ట్రఅ ఎశీఎెం ఎఅయిఖుఎ) డీఎంకే కార్యక్రమంలో ప్రసంగించిన కనిమొళి, 1,200 ఎకరాల్లో నిర్మించాలని సీఎం విజయ్ ప్రతిపాదించిన కొత్త సచివాలయ సముదాయం ప్రణాళికల గురించి ప్రస్తావించారు. 'జ్యోతిష్యుడు ఆయనకు ఏం చెప్పాడో నాకు తెలియదు. కానీ వారు కొత్త అసెంబ్లీని నిర్మించబోతున్నారు. సముద్రాన్ని చూడటం వల్లే విజయ్ ఇప్పటికే ముఖ్యమంత్రి అయ్యారని, మళ్లీ సముద్రాన్ని చూడటం వల్ల ప్రధానమంత్రి కూడా కాగలరని ఆ జ్యోతిష్యుడు విజయ్‌కు చెప్పి ఉండవచ్చు' అని ఆమె అన్నారు. అలాగే విజయ్‌ను అమెరికా అధ్యక్షుడిగాను చేయడానికి నేరుగా అక్కడకు పంపే ముందు, ఢిల్లీలోని తాజ్ మహల్ లేదా హిమాలయాలను చూడమని ఆ జ్యోతిష్యుడు ఆయనకు సలహా ఇవ్వవచ్చని కనిమొళి వ్యాఖ్యానించారు.

# గంగిరెడ్డిపల్లి ఎరుకల కుటుంబాలకు న్యాయం చేయాలి

## భయభ్రాంతులకు గురిచేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

**తెలంగాణ మంజీరా న్యూస్ :**

చిగురుమామిడి మండలం గంగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఎస్టీ ఎరుకల కులస్తులకు న్యాయం చేయాలని తెలంగాణ జనతా పార్టీ (ంజీా), జిల్లా ఎరుకల సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు మండల రెవెన్యూ అధికారి (ఎంఆర్ఓ), ఎస్సై, ఎంపీడీవోలకు తెలంగాణ జనతా పార్టీ మరియు జిల్లా ఎరుకల సంఘం నాయకులు కలిసి వినతిపత్రం అందజేశారు. గంగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఎస్టీ ఎరుకల కులానికి చెందిన బండి మైసయ్య మరియు ఇతర ఎరుకల కుటుంబాలను భయభ్రాంతులకు గురిచేస్తూ, వారి ఇంటి ముందు ఉన్న భారీ చెట్లను జేసీబీ, చెట్ల కటింగ్ యంత్రాలతో తొలగించిన ఘటనపై అధికారులు వెంటనే విచారణ చేపట్టాలని వారు కోరారు. ఘటనకు బాధ్యులైన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని, వర్తించే చట్టపరమైన నిబంధనల ప్రకారం కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. వందల సంవత్సరాలుగా గంగిరెడ్డిపల్లి గ్రామంలో ఎరుకల కులస్తులు నివసిస్తున్నారని, ప్రస్తుతం కొందరు కావాలనే వారిని ఇబ్బందులకు గురిచేస్తూ భయభ్రాంతులకు గురిచేస్తున్నారని నాయకులు ఆరోపించారు. ఈ వ్యవహారంపై అధికారులు సమగ్ర విచారణ జరిపి, బాధిత కుటుంబాలకు రక్షణ కల్పించడంతో పాటు న్యాయం చేయాలని కోరారు. ఈ సందర్భంగా తెలంగాణ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కుతాడి శివరాజ్, జిల్లా ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షుడు కుతాడి శ్రీనివాస్, మండల ఎరుకల సంఘం అధ్యక్షుడు కుతాడి కొమురయ్య మాట్లాడుతూ.. బండి మైసయ్య కుటుంబంతో పాటు అక్కడ నివసిస్తున్న ఎరుకల ప్రజలకు న్యాయం జరిగేలా అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. బాధితులకు న్యాయం జరగకపోతే జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారు తెలిపారు. ఎరుకల కుటుంబాలను ఇబ్బందులకు గురిచేస్తున్న వారిపై విచారణ జరిపి, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బండి మైసయ్య, బండి శ్రీనివాస్, బండి గోపాలకృష్ణ, కాశిపాక అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆసరా ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదాతలకు ఘన సన్మానం..

## అవార్డులను ప్రధానం చేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్.

**తెలంగాణ మంజీరా న్యూస్ :**

జాతీయ స్వచ్ఛంద రక్తదాన దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం రోజున కరీంనగర్ జిల్లా కేంద్రానికి చెందిన ఆసరా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన 30 మంది రక్తదాతలను ఘనంగా సన్మానించారు. సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు, ఎన్ఎస్ఎస్ జాతీయ అవార్డు గ్రహీత డాక్టర్ రాపోలు గోపికృష్ణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికికేంద్ర హోంశాఖ సహాయ మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్, నగర మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ వై. సునీల్ రావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అత్యవసర పరిస్థితులలో నిస్వార్థంగా ఎక్కువసార్లు రక్తదానం చేసిన దాతలకు కేంద్ర మంత్రి బండి సంజయ్ చేతుల మీదుగా 'ఆసరా ప్రాణదాత – 2026' జిల్లాస్థాయి అవార్డులను ప్రధానం చేసి సత్కరించారు. రక్తదాతలను కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రత్యేకంగా అభినందించడంతో పాటు, సమాజంలో ఆసరా ఫౌండేషన్ అందిస్తున్న సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రధాన కార్యదర్శి గొల్లె తిరుపతి, సభ్యులు ఎం. రవిచందర్, ఎస్. నిఖిల్, పి. సంతోష్, ఎస్. అద్వైత్ తదితరులు పాల్గొన్నారు.

# మా ఆస్తులు.. మీ ఆస్తులు.. విచారణకు సిద్ధమా సీఎం రేవంత్‌కు కేటీఆర్ సవాల్!

మొదటిపేజీ తరువాయి

ప్రస్తుతం మూడు హోటళ్లు ఉన్నాయని తెలిపారు. తన ఆస్తుల వివరాలను ఎన్నికల అఫిడవిట్లలో వెల్లడించానని పేర్కొన్నారు. సిరిసిల్లలో చేనేత కార్మికుల సమస్యలను సీఎం పట్టించుకోలేదని కేటీఆర్ విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆత్మహత్య చేసుకున్న 35 మంది చేనేత కార్మికుల కుటుంబాలకు కనీసం రూ. 10 లక్షల పరిహారం ప్రకటిస్తారని ఆశించామని చెప్పారు. అయితే సీఎం తన పర్యటనలో రాజకీయ విమర్శలకే పరిమితమయ్యారని ఆరోపించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలుపై ప్రశ్నిస్తున్నందుకే తమ కుటుంబంపై ఆరోపణలు చేస్తున్నారని కేటీఆర్ అన్నారు. ప్రజల దృష్టిని మళ్లించేందుకే ప్రభుత్వం ఇలాంటి రాజకీయాలు చేస్తోందని విమర్శించారు. ఇక హామీలు అమలు చేసే వరకు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూనే ఉంటామని కేటీఆర్ స్పష్టం చేశారు. ప్రజా సమస్యలపై పోరాటం కొనసాగిస్తామని చెప్పారు.

# మంద బాబురావు మృతి పట్ల సంతాపం తెలుపుతూ మృత దేహానికి నివాళులు అర్పించిన జిల్లా అధ్యక్షుడు అయూబ్ గారు..

**తెలంగాణ మంజీరా న్యూస్ :**

గీసుకొండ మండలం పోతరాజుపల్లె గ్రామ మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీకి అంకితభావంతో సేవలందించిన మంద బాబురావు గారు అనారోగ్యంతో చికిత్స పొందుతూ కన్నుమూశారు. వరంగల్‌లోని ఆరుషి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆయన నేడు మృతి చెందడం పట్ల కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, పార్టీ శ్రేణులు తీవ్ర విషాదానికి లోనయ్యారు. మంద బాబురావు గారి మృతదేహాన్ని వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీ మహమ్మద్ అయూబ్ సందర్శించి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు...అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి దుఃఖంలో పాలుపంచుకున్నారు. కుటుంబ సభ్యుల పరిస్థితిని అర్థం చేసుకున్న జిల్లా అధ్యక్షుడు అయూబ్ గారు, ఆసుపత్రి బిల్లును పూర్తిగా చెల్లించి మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించేలా సహకారం అందించారు. కాంగ్రెస్ పార్టీ కోసం మంద బాబురావు గారు అందించిన సేవలను ఈ సందర్భంగా అయూబ్ గారు స్మరించుకున్నారు. ఆయన మృతి పార్టీకి, గ్రామానికి తీరని లోటని పేర్కొంటూ, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మంద బాబురావు గారి ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు ఈ విషాదాన్ని తట్టుకునే ధైర్యాన్ని భగవంతుడు ప్రసాదించాలని అయూబ్ గారు ఆకాంక్షించారు... ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు...

# పలువురు మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు.

**తెలంగాణ మంజీరా న్యూస్ :**

నంగునూరు మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో ఇటీవలే మృతి చెందిన కుటుంబాలను సిద్దిపేట ఎమ్మెల్యే మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు గారు పరామర్శించారు. పాలమాకుల గ్రామానికి చెందిన పార్టీ సీనియర్ నాయకులు పెర్క సాయిలు మృతి చెందగ వారి కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు గారు. ఇటీవల హార్ట్ స్ట్రోక్ తో మృతి చెందిన రాజగోపాల్ పేట గ్రామానికి చెందిన మెకానిక్ మహేష్ కుటుంబానికి అండగా ఉంటానని అన్నాడు. సిద్దిపేట మెకానిక్ అసోసియేషన్ సభ్యులు మెకానిక్ మహేష్ మృతి చెందగా వారి కుటుంబాన్ని ఎమ్మెల్యే హరీష్ రావు ఫార్మర్స్ నుంచి ప్రగాఢ సానుభూతి ని తెలియజేశారు. కుటుంబానికి అన్ని విధాలుగా ఉండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# రాజగోపాల్ పేటలో గాంధీ విగ్రహం ధ్వంసం

**తెలంగాణ మంజీరా న్యూస్ :**

నంగునూరు మండలం రాజగోపాల్ పేట గ్రామంలో గాంధీ జయంతి ముందుగా గాంధీ విగ్రహాన్ని ధ్వంసం చేయడం కలకలం రేపింది సర్పంచ్ చేర్యాల వాన్ని రాధాకృష్ణ మాట్లాడుతూ గాంధీ విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిని వెంటనే గుర్తించి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రాజగోపాల్ పేట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసి నిరసన తెలిపారు .ఈ కార్యక్రమంలో సర్పంచ్ చేర్యాల వాని రాధాకృష్ణ వార్డు మెంబర్లు ముక్క అనిల్ మేడోజు మహేష్ ముంద్రాతి లింగం గోవిందారం బాలకృష్ణ పద్మ ఐలయ్య నాయకులు రాజమౌళి యాదగిరి లింగయ్య యాదగిరి నాగరాజు బాలరాజ్ ఎల్లయ్య నాగార్జున్ రాజనర్సు సాయిబాబు వంశీ రమేష్ శేఖర్ రాజు కుద్దు తదితరులు పాల్గొన్నారు.

# మమతా వర్గానికి సుప్రీంలో చుక్కెదురు... రూ.804 కోట్ల ఖాతాలపై పిటిషన్ కొట్టివేత

మొదటిపేజీ తరువాయి

. కలకత్తా హైకోర్టు గతంలో జారీ చేసిన ఉత్తర్వులలో జోక్యం చేసుకునేందుకు ధర్మాసనం నిరాకరించింది. పార్టీలో నెలకొన్న వర్గపోరు కారణంగా కేంద్ర ఎన్నికల సంఘం ఇప్పటికే పార్టీ గుర్తును స్తంభింపజేసిందని, ఈ నేపథ్యంలో సదరు నిధులు యాజమాన్య హక్కులపై స్పష్టత రావాల్సి ఉందని కోర్టు అభిప్రాయపడింది. ఈ దశలో నిధుల వినియోగంపై ఎటువంటి నిర్ణయం తీసుకోలేమని స్పష్టం చేస్తూ, కేసు విచారణను వేగవంతం చేయాలని కలకత్తా హైకోర్టును ఆదేశించింది. ఆర్థిక అవకతవకల ఆరోపణలు, పలు ఎఫ్ఐఆర్‌ల నమోదు నేపథ్యంలో పశ్చిమ బెంగాల్ పోలీసులు ఈ నాలుగు ఖాతాలను స్తంభింపజేశారు. దీనిపై మమతా వర్గం కలకత్తా హైకోర్టును ఆశ్రయించగా, ఆగస్టు 27న వారికి ఎటువంటి మధ్యంతర ఊరట లభించలేదు. అయితే, రోజువారీ పార్టీ నిర్వహణ ఖర్చుల కోసం కోర్టు నియమించిన ప్రత్యేక అధికారి పర్యవేక్షణలో ఇతర ఖాతాలను పరిమితంగా వినియోగించుకోవడానికి హైకోర్టు అనుమతినిచ్చింది. ఖాతాల స్తంభనతో పార్టీ కార్యకలాపాలు నిలిచిపోతున్నాయని మమతా వర్గం వాదించినప్పటికీ, సుప్రీంకోర్టు మాత్రం హైకోర్టు నిర్ణయాన్నే సమర్థించింది.. కలకత్తా హైకోర్టు గతంలో జారీ చేసిన ఉత్తర్వులలో జోక్యం చేసుకునేందుకు ధర్మాసనం నిరాకరించింది. పార్టీలో నెలకొన్న వర్గపోరు కారణంగా కేంద్ర ఎన్నికల సంఘం ఇప్పటికే పార్టీ గుర్తును స్తంభింపజేసిందని, ఈ నేపథ్యంలో సదరు నిధులు యాజమాన్య హక్కులపై స్పష్టత రావాల్సి ఉందని కోర్టు అభిప్రాయపడింది. ఈ దశలో నిధుల వినియోగంపై ఎటువంటి నిర్ణయం తీసుకోలేమని స్పష్టం చేస్తూ, కేసు విచారణను వేగవంతం చేయాలని కలకత్తా హైకోర్టును ఆదేశించింది. ఆర్థిక అవకతవకల ఆరోపణలు, పలు ఎఫ్ఐఆర్‌ల నమోదు నేపథ్యంలో పశ్చిమ బెంగాల్ పోలీసులు ఈ నాలుగు ఖాతాలను స్తంభింపజేశారు. దీనిపై మమతా వర్గం కలకత్తా హైకోర్టును ఆశ్రయించగా, ఆగస్టు 27న వారికి ఎటువంటి మధ్యంతర ఊరట లభించలేదు. అయితే, రోజువారీ పార్టీ నిర్వహణ ఖర్చుల కోసం కోర్టు నియమించిన ప్రత్యేక అధికారి పర్యవేక్షణలో ఇతర ఖాతాలను పరిమితంగా వినియోగించుకోవడానికి హైకోర్టు అనుమతినిచ్చింది. ఖాతాల స్తంభనతో పార్టీ కార్యకలాపాలు నిలిచిపోతున్నాయని మమతా వర్గం వాదించినప్పటికీ, సుప్రీంకోర్టు మాత్రం హైకోర్టు నిర్ణయాన్నే సమర్థించింది.

# రౌండ్ టేబుల్ సమావేశం పోస్టర్ ఆవిష్కరించిన టిఆర్ఎస్ అధ్యక్షురాలు శ్రీమతి కల్వకుంట్ల కవితమ్మ.

**తెలంగాణ మంజీరా న్యూస్ :**

కరీంనగర్ జిల్లాలో ప్రజారోగ్య సమస్యలపై తెలంగాణ రక్షణ సేన ఆధ్వర్యంలో ఈనెల అక్టోబర్ 6న నిర్వహించే రౌండ్ టేబుల్ సమావేశానికి సంబంధించిన పోస్టర్‌ను తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితమ్మ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించడం ప్రభుత్వ ప్రధాన బాధ్యత అని వారు అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్య సౌకర్యాలు కల్పించడంతో పాటు, వైద్యుల, నర్సుల, ఇతర సిబ్బంది ఖాళీలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. అత్యవసర వైద్యం 24 గంటలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, అవసరమైన మందులు, వైద్య పరీక్షలు ప్రభుత్వ ఆసుపత్రులలో నిరంతరం అందుబాటులో ఉండాలని, ప్రభుత్వ ఆసుపత్రులలో పారిశుద్ధ్యం, తాగునీరు, మరుగుదొడ్లు, రోగుల బంధువులకు అవసరమైన మౌలిక వసతులను మెరుగు పరచాలని డిమాండ్ చేసినారు. అలాగే ప్రైవేట్ ఆసుపత్రులలో అనవసర పరీక్షలు ద్వారా అధికంగా బిల్లులపై కఠినమైన నియంత్రణ ఉండాలని చికిత్సకు సంబంధించిన ఫీజులు ఖర్చుల్లో పూర్తి పారదర్శకత తీసుకురావాలని అన్నారు. పేద, మధ్యతరగతి ప్రజలకు నాణ్యమైన వైద్యం అందేలా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రైవేట్ ఆసుపత్రులపై వచ్చే ఫిర్యాదుల పరిష్కారానికి జిల్లా స్థాయిలో ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు చేయాలని ఆమె కోరారు. వైద్యం అనేది వ్యాపారం కాదు. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడటం ప్రభుత్వ బాధ్యత అనే అంశాన్ని గుర్తుంచు కోవాలి. ప్రధానంగా ప్రజారోగ్య రంగంలోని సమస్యలు మరియు వాటి పరిష్కార మార్గాలు అనే విషయంలో కరీంనగర్ జిల్లాలో ఈనెల ఆరవ తేదీన (అక్టోబర్ 6న) ఉదయం 11 గంటలకు కరీంనగర్‌లోని మంచిర్యాల చౌరస్తా వద్ద గల హోటల్ మహతిలో నిర్వహించనున్నట్లు తెలంగాణ రక్షణ సేన నాయకులు తెలిపారు. ఈ సమావేశానికి అన్ని పార్టీలను ప్రజా సంఘాలను తెలంగాణ ఉద్యమకారులను ఆరోగ్య నిపుణులను సమాజిక అలోచన సంఘాలను అదేవిధంగా అన్ని వర్గాల ప్రజలను రౌండ్ టేబుల్ సమావేశానికి ఆహ్వానిస్తున్నామని తెలంగాణ రక్షణ సేన జిల్లా అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ అన్నారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం ఇంచార్జ్ లింగంపల్లి నాగరాజు, కరీంనగర్ అసెంబ్లీ ఇంచార్జ్ అంకం శివరాణి, మనకోండుర్ ఇంచార్జ్ చెన్నమల్ల చైతన్య, హుజూరాబాద్ ఇంచార్జ్, సంతోష్ యాదవ్, చొప్పదండి నియోజకవర్గం నాయకులు మ్యాకల తిరుపతి, జిల్లా మహిళ అధ్యక్షురాలు పిన్నింటి సంగీత రెడ్డి, నగర పార్టీ అధ్యక్షుడు రంగరవేణి లక్ష్మణ్, బుడిగె పర్శారం గౌడ్, బసవేణి రాజేందర్,100 కుతాడి శ్రీనివాస్, చండి శ్రీనివాస్, మ్యాక వినోద్, యండి సల్మా, వంగల పవన్, కెతిరెడ్డి జయపాల్. దిటి శరిష రమేష్, తదితరులు పాల్గొన్నారు

# కార్మికుల భద్రతకు బీమా పాలసీలు తప్పనిసరి.!

## - స్వచ్ఛత హి సేవలో సఫాయి కార్మికుల సన్మానం.- లీడ్ బ్యాంక్ మేనేజర్. చంద్రశేఖర్.

**తెలంగాణ మంజీరా న్యూస్ :**

సామాజిక ఆరోగ్య భద్రతలో ప్రధాన భూమిక పోషిస్తున్న పారిశుద్ధ్య కార్మికులు తమ సొంత కుటుంబాల భద్రత కొరకు ప్రతి ఒక్కరూ బీమా పాలసీలు పొందాల్సిన ఆవశ్యకత ఉన్నదని నాగర్ కర్నూల్ జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ చంద్రశేఖర్ అన్నారు. గురువారం నాగర్ కర్నూల్ మండలం తోడుకుర్తి గ్రామం, జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో స్వచ్ఛతహి సేవ కార్యక్రమంలో భాగంగా ఆర్థిక అక్షరాస్యత అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సఫాయి కార్మికులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పరంగా చేపట్టే చిన్న మొత్తాల ఇన్సూరెన్స్ పాలసీలను ప్రతి కార్మికుడు తప్పనిసరి పొందాలన్నారు. ముఖ్యంగా 20 రూపాయలతో ప్రధానమంత్రి బీమా సురక్ష యోజన, 436 తో ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన, వయసును బట్టి అటల్ పెన్షన్ యోజనతో పాటు పదేళ్ల లోపు బాలికలకు సుకన్య యోజన వంటి సులభమైన వాయిదాలతో కూడిన భీమా పాలసీలను పొందాలన్నారు. పెరుగుతున్న సాంకేతిక పరిజ్ఞానం వల్ల సైబర్ నేరాలు కూడా పెరుగుతున్నాయని వాటిపట్ల అప్రమత్తత అవసరమన్నారు. అనంతరం సఫాయి కార్మికులను సన్మానించి బహుమతులను ప్రధానం చేశారు. వారి వెంట యూనియన్ బ్యాంకు స్టాఫ్ లక్ష్మణ్, సి ఎఫ్ ఎల్ కౌన్సిల్స్ శశిపాల్ రెడ్డి, రాకేష్, బిజినెస్ కరస్పాండెంట్స్ మల్లయ్య, సాయి శంకర్, ఎఫ్ఎల్సి శేషయ్య తదితరులు ఉన్నారు.

## కృతజ్ఞత సభకు హాజరు కావాల్సిందిగా జగ్గారెడ్డిని ఆహ్వానించిన గ్రామపాలనాధికారులు..

తెలంగాణ మాజీర న్యూస్..

గ్రామ పాలన అధికారులుగా నియామకం జరిగి సంవత్సరం పూర్తవుతున్న సందర్భంగా రేపు సంగారెడ్డి లో నిర్వహిస్తున్న కృతజ్ఞత సభ కు హాజరుకావాలని జిపివో ల సంఘం నాయకులు జగ్గారెడ్డి ని అహ్వానించారు.గురువారం ఐబీ గెస్ట్ హౌస్ లో కలిసి ఈ మేరకు ఆహ్వానం పలికారు. గత ప్రభుత్వం లో విఆర్వో వ్యవస్థ ను చిన్నా భిన్నం చేశారని, కాంగ్రెస్ ప్రభుత్వం లో తిరిగి తమ స్వంత శాఖలకు వచ్చామని జగ్గారెడ్డి కి వివరించారు. ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రభుత్వానికి కృతజ్ఞత తెలియజేస్తూ సభ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా జిపివో ల కు జగ్గారెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో జిపివో ల సంఘం సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ, సహాయ కార్యదర్శి , సుజాత లు , నాయకులు బొంగుల రవి, కూన సంతోష్ , మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీ హఫీజ్, టౌన్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ కిరణ్ గౌడ్ లు పాల్గొన్నారు

## కిక్ బాక్సింగ్ విజేతలకు అందించే బహుమతులు, మెడల్స్ ను ఆవిష్కరించిన జగ్గారెడ్డి

సంగారెడ్డి తెలంగాణ మాంజిర న్యూస్..

సంగారెడ్డిలో నేడు ఫ్రీడమ్ ఫైటర్స్ మెమోరియల్ కిక్ బాక్సింగ్ చాంపియన్‌షిప్ సంగారెడ్డి పట్టణంలోని చౌహాన్ ఫంక్షన్ హాల్‌లో అక్టోబర్ 2న నిర్వహించనున్న ఫ్రీడమ్ ఫైటర్స్ మెమోరియల్ కిక్ బాక్సింగ్ చాంపి యన్ షిప్‌కు సంబంధించిన ఏర్పాట్లు పూర్తవు తున్నాయి. ఈ పోటీల్లో విజేతలకు అందజే యనున్న మెడల్స్, బహుమతులను గురు వారం నిర్వాహకులు వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి చేతుల మీదుగా ఆవిష్క రించారు. క్రీడాకారుల్లో ప్రతిభను వెలికి తీయడంతో పాటు యువతను క్రీడల వైపు ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ఈ కిక్ బాక్సింగ్ చాంపియన్ షిప్‌ను నిర్వహిస్తున్నట్లు నిర్వా హకులు తెలిపారు. వివిధ ప్రాంతాల నుంచి క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొననున్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రాండ్ మాస్టర్ ఎండీ సాజిద్, నాయకులు బొంగుల రవి, కూన సంతోష్, మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీ హఫీజ్, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు కిరణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## 3న ఆరుద్రాష్టమి వ్రత మహోత్సవం

సంగారెడ్డి తెలంగాణ మంజీరా న్యూస్ :

మండల పరిధిలోని ఫసల్ వాది శివారులోని శ్రీ జ్యోతిర్వాస్తు విద్యాపీఠంలో అక్టోబర్ మూడవ తేదీన 2600 మంది మహిళలతో ఆరుద్రాష్టమి వ్రతం మహోత్సవం నిర్వహిస్తున్నట్లు వ్యవస్థాపకులు బ్రహ్మశ్రీ డాక్టర్ శ్రీ మహేశ్వర శర్మ సిద్ధాంతి తెలిపారు. ఆశ్రమంలో గురువారం మీడియాతో మాట్లాడారు. టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఆధ్వర్యంలో వ్రత మహోత్సవ కార్యక్రమం జరుగుతుందని చెప్పారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు కార్యక్రమం జరుగుతుందని పేర్కొన్నారు. 27 సంవత్సరాల తర్వాత ఈ యోగం చెప్పారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు. కార్యక్రమంలో మీడియా ఇన్చార్జి తోపాజి అనంత కిషన్, సభ్యులు ప్రశాంత్ కుమార్, వెంకట్ రెడ్డి, కృష్ణ పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్‌లో పెండింగ్ నోటీసుల రెండు రోజుల్లో పూర్తి చేయాలి..!

## బీఎల్‌వోలు ఓటర్ల ఇళ్లకు వెళ్లి నోటీసుల పత్రాలు సేకరించాలి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

సంగారెడ్డి, తెలంగాణ మంజీరా న్యూస్ :

ఓటరు జాబితా సమగ్ర సవరణ (సర్) ప్రక్రియలో భాగంగా మ్యాపింగ్ కాని ఓటర్లు, అనామలీస్ జాబితాలో ఉన్న ఓటర్లలో నోటీసులు పెండింగ్‌లో ఉన్న వారందరికీ రెండు రోజుల్లోగా నోటీసులు జారీ చేసే ప్రక్రియను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులను ఆదేశించారు. ఓటరు జాబితా సమగ్ర సవరణ ప్రక్రియలో భాగంగా నోటీసుల జారీ, డిక్లరేషన్ ఫారాలు, ఫారం-6, ఫారం-7, ఫారం-8 దరఖాస్తుల పరిష్కారం తదితర అంశాలపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి గురువారం హైదరాబాద్ నుంచి సంబంధిత ఉన్నత అధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించారు. ఈ సందర్భంగా సీఈఓ సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, అనామలీస్, మ్యాపింగ్ కాని ఓటర్లలో నోటీసులు పెండింగ్‌లో ఉన్న వారందరికీ త్వరితగతిన నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి సంబంధిత అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ జిల్లాలో ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా మొత్తం 4,60,387 నోటీసులు జనరేట్ చేయగా, ఇప్పటివరకు 4,44,175 మంది ఓటర్లకు నోటీసులు అందజేశామని తెలిపారు. 3,52,256 మంది ఓటర్లకు సంబంధించి హియరింగ్ ప్రక్రియ పూర్తయిందని వివరించారు.జిల్లాలో ఇంకా 16,212 మంది ఓటర్లకు నోటీసులు అందజేయాల్సి ఉందని, పెండింగ్‌లో ఉన్న వారందరికీ బీఎల్‌వోల ద్వారా రెండు రోజుల్లోగా నోటీసులు అందజేసి, అవసరమైన పత్రాలను సేకరించేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ పాండు, ఈఆర్వోలు, ఏఈఆర్వోలు, ఎన్నికల విభాగం అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఇర్ఫాని దర్గా 24వ ఉర్సు ఉత్సవాలు భారీ సంఖ్యలో భక్తులు హాజరు

సంగారెడ్డి, తెలంగాణ మంజీరా న్యూస్ :

జిల్లా కేంద్రమైన సంగారెడ్డి శివారులోని ఇర్ఫాని దర్గా 24 వ ఉర్సు ఉత్సవాలు గురువారం ఘనంగా నిర్వహించారు. భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేస్తూ దర్గాను దర్శించుకున్నారు. 2న ఇర్ఫాని దర్గా పీఠాధి ఉమర్ బీన్ అహ్మద్ తెలిపారు. గంధం ఊరేగింపు, అఖిల భారత కవి సమ్మేళనంలో ప్రపంచ ప్రఖ్యాత కవులు పాల్గొన్నారు. ఈ నెల 2న దీపారాధన, ఖవ్వాలి అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. భక్తులు వివిధ ప్రాంతాలు ఇతర జిల్లాల రాష్ట్రల నుండి పాల్గొంటారని తెలిపారు.

## టీడబ్ల్యూజేఎఫ్ నూతన కార్యవర్గానికి ఘన సన్మానం మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి

నారాయణఖేడ్, తెలంగాణ మంజీరా న్యూస్ :

భారత రాష్ట్ర సమితి కార్యాలయంలో టీడబ్ల్యూజేఎఫ్ డివిజన్ నూతన కార్యవర్గ సభ్యులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి మాట్లాడుతూ గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు జర్నలిస్టులు అందరికీ ఇంటి స్థలాలను ఇచ్చి వారికి గౌరవిస్తున్నామని గుర్తు చేశారు. సమాజంలో జరుగుతున్న పరిణామాలను ప్రజలకు చేరవేయడంలో జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకమన్నారు. ప్రజా సమస్యలను వెలికితీసి, వాటి పరిష్కారానికి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడంలో మీడియా కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా జర్నలిస్టులు పనిచేస్తూ ప్రజా సమస్యలకు పరిష్కారం లభించేలా కృషి చేయాలని ఆకాంక్షించారు. నూతనంగా ఎన్నికైన టీడబ్ల్యూజేఎఫ్ కార్యవర్గం జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ఐక్యంగా కృషి చేయాలని, జర్నలిస్టుల సంక్షేమం కోసం మరింత ముందుకు సాగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మానిక్ ప్రభు, డివిజన్ అధ్యక్షుడు పుట్టి సంజీవ్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రతాప్, ప్రధాన కార్యదర్శి ఎం.ఏ ఖైసర్, ఉపాధ్యక్షులు ఆంజనేయులు, సిద్ధారాం, కోశాధికారి ఇబ్రహీం, సహాయ కార్యదర్శులు డైనియల్, నాగిశెట్టి, మోహన్ రాథోడ్, ఈసీ సభ్యులు ప్రశాంత్, చోటు, ప్రవీణ్, మండల పార్టీ అధ్యక్షులు పరమేష్, పండరి, మాజీ మున్సిపల్ చైర్మన్ నజీబ్, వైస్ చైర్మన్ పరశురాం, పట్టణ పార్టీ అధ్యక్షులు నగేష్ సెట్, మాజీ ఎంపీటీసీ ముజామిల్,మాజీ సర్పంచులు సంగప్ప, రాజు నాయక్, నాయకులు మిట్టు, శ్రీనివాస్ రెడ్డి, చింటూ నరేష్, ప్రశాంత్ సాగర్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సంగారెడ్డి లోని శిశు గృహ జువైనల్ జస్టిస్ బోర్డ్ మరియు సఖి కేంద్రాల సందర్శన

తెలంగాణ మాజీర న్యూస్..

జాతీయ న్యాయ సేవాధికార సంస్థ మరియు రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల ప్రకారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి జి. భవానిచంద్ర గారి ఆదేశాల ప్రకారం ఈ రోజు శిశు గృహ; జువైనల్ జస్టిస్ బోర్డు మరియు సఖి కేంద్రం నందు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీమతి బి. సౌజన్య గారు సందర్శించడం జరిగినది.శిశు గృహ నందు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీమతి బి. సౌజన్య గారు మాట్లాడుతూ పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి వారి సంరక్షణను తోడ్పడాలని అన్నారు. అందరు క్రమశిక్షణగా ఉండాలి అన్నారు. అదేవిదంగా వారి యొక్క బాగోగులను కూడా చూడాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోండి అని తేలిపారు. పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించండి అని అధికారులను హెచ్చరించారు.సఖి కేంద్రాన్ని సందర్శించే బాధితుల యొక్క సమస్యలను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. భార్యాభర్తల విషయాలలో కౌన్సిలింగ్ నిర్వహించి వారికి న్యాయపరమైన చిక్కుల నుండి ఎదురయ్యే సమస్యలను వివరించి సామరస్యంగా పరిష్కరించుకునే విధంగా తెలియజేయాలన్నారు. జువైనల్ జస్టిస్ బోర్డ్ నందు బాలల హక్కుల రక్షణ చట్టం పై అవగాహన కల్పించారు తెలిసి తెలియక జరిగిన నేరాల నుండి బయటపడి మళ్ళీ కేసులు పునరావృతం కాకుండా జాగ్రత్తగా వహించాలన్నారు ఈ కార్యక్రమంలో శ్రీమతి కే.ధనలక్ష్మి మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జ్ కమ్ జువైనల్ జస్టిస్ బోర్డ్ సంగారెడ్డి . ఎవరికైనా న్యాయ పరమైన విషయాలలో ఉచిత న్యాయ సహాయం అందిస్తామని ఏదైనా న్యాయ సహాయం కోరినచో న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయం, సంగారెడ్డిని మరియు న్యాయ సేవాధికార సంస్థ టోల్ ఫ్రీ నెంబర్ 15100 ను కూడా సంప్రదించగలరు.

# వయోవృద్ధుల హక్కుల పరిరక్షణకు కృషి చేయాలి

## ప్రభుత్వ సేవలు, ఉచిత న్యాయం అందించాలి

### జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సౌజన్య

### వయోవృద్ధులు సమాజానికి జ్ఞాన భాండాగారాలు అదనపు కలెక్టర్ పాండు

**సంగారెడ్డి, తెలంగాణ మంజీరా న్యూస్ :**

వయోవృద్ధుల హక్కుల పరిరక్షణ, సంక్షేమం కోసం సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. సౌజన్య అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లా మహిళా, శిశు, వికలాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యం లో మహిళా ప్రాంగణంలో అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. సౌజన్య, అదనపు కలెక్టర్ పాండు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలనతో కార్యక్ర మాన్ని ప్రారంభించారు. వయోవృద్ధుల స్నేహ పూర్వక అవగాహన వారోత్సవాల కార్యక్రమాన్ని సెప్టెంబర్ 24 నుంచి అక్టోబర్ 1 వరకు నిర్వహించినట్లు అధి కారులు తెలిపారు. వయోవృద్ధుల సంక్షేమం, హక్కులు, చట్టపరమైన రక్షణపై అవగాహన కల్పించేందుకు కార్య క్రమాలు నిర్వహించారు. వయోవృద్ధుల సంక్షేమం కోసం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ నిరంతరం కృషి చేస్తోం దన్నారు. వయోవృద్ధుల హక్కుల పరిరక్షణతో పాటు వారికి ఉచిత న్యాయ సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. తల్లిదండ్రులు, వయోవృద్ధుల పోషణ మరియు సంక్షేమ

చట్టం 2007పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఎస్సీ, ఎస్టీలు, మహిళలు, వయోవృద్ధులు, దివ్యాం గులు, సర్వీస్మెన్లు తదితర అర్హులైన వార్షిక ఆదాయం రూ.3 లక్షలకు మించని అర్హులైన వ్యక్తులు కూడా నిబంధనల మేరకు ఉచిత న్యాయ సహాయం పొంద వచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు డీఆర్డీఓ సూర్యా రావు, డీఎంహెచ్ఓ లలితాదేవి, మెప్మా పీడీ అలీమ్, సీడీపీఓలు చంద్రకళ, రత్నం, రెడ్‌క్రాస్ సొసైటీ సభ్యు రాలు జ్యోతి, ఎఫ్ఆర్ఓ సతీష్, వయోవృద్ధుల సంక్షేమ సంఘం ప్రతినిధులు డి. అశోక్, విజయరావు, వయో వృద్ధులు, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉజ్వల భవిష్యత్ కు నాణ్యమైన విద్య ఎంతో అవసరం

**పటాన్ చెరు, తెలంగాణ మంజీరా న్యూస్ :**

పట్టణంలోని జేపీ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన పోస్టర్ కిడ్స్ ప్లే స్కూల్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఎండిఆర్ ఫౌండేషన్ కో-ఫౌండర్ మాద్రి పృథ్వీరాజ్ అనివార్య కారణాలవల్ల హాజరు కాలేకపోయానని ఈరోజు హాజరై స్కూల్ ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నారులకు పుస్తకాల ద్వారా విద్యను అందించడంతో పాటు ఆటలు, సృజనాత్మక కార్యక్రమాలు, ఆహ్లాదకరమైన వాతావరణం ద్వారా వారి ప్రతిభను వెలికితీయాలని సూచించారు. చిన్నారుల్లో ఆత్మవిశ్వాసం, సృజనాత్మకత, సామాజిక నైపుణ్యాలు పెంపొందించే దిశగా పోస్టర్ కిడ్స్ ప్లే స్కూల్ మరింత అభివృద్ధి చెంది, మంచి పేరు సంపాదించుకోవాలని ఆకాంక్షించారు.

# ముస్లిం మైనార్టీలకు కాంగ్రెస్ పార్టీ ఎం చేసింది..?

**నారాయణఖేడ్, తెలంగాణ మంజీరా న్యూస్ :**

రాష్ట్రంలో మైనార్టీలకు కాంగ్రెస్ పార్టీ ఎం అభివృద్ధి చేసిందో చెప్పాలని బిఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నాయకులు మాట్లాడుతూ మమ్మల్ని అనే ముందు మేము ఏమి చేశామని ముస్లింలకు మున్సిపల్ ప్రజలకు ఏం వరగపెట్టాము అని ఆత్మ పరిశీలన చేసుకోవాలని బిఆర్ఎస్ పార్టీ నాయకులు హెచ్చరించారు. గతంలో మా ప్రభుత్వ హయాంలో ముస్లింలకు తగిన ప్రాధేయత ఇచ్చి మున్సిపల్ చైర్మన్ గా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్లుగా ఎన్నో పదవులను ఇచ్చామని మీరు వచ్చిన తర్వాత ముస్లింలకు ఉన్న పదవులను తీసివేస్తున్నారని ముస్లింలకు తగిన ప్రాధాన్యం ఇవ్వకపోగా వారిని కించపరిచే విధంగా చేస్తున్నారని తెలిపారు. నిన్న మీడియా సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు విసిగ్గగా మాట్లాడుతున్నారని మీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కానీ గతంలో మీరు అధికారంలో ఉన్నప్పుడు గానీ వరగబెట్టింది ఏం లేదని తెలిపారు. మా ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు మేము నిరుపేద ముస్లిం మైనార్టీ పిల్లలు చదువుకోవడానికి మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో రెండు ముస్లిం రెసిడెన్షియల్ పాఠశాలలు, ఈద్గా వద్దకు సిసి రోడ్డు, ప్రార్థన చేసుకోవడానికి ప్లాట్ ఫారం నిర్మించాము అని తెలిపారు. షాది ఖానా విషయంలో గతంలో పగడ్బాలు పలికి మేము మంజూరు చేసిన నిధులు ఉన్న ఇప్పటివరకు దాన్ని నిర్మించక కాలయాపన చేస్తున్నారని తెలిపారు. మజీద్ కు సంబంధించిన భూమిని మీరు కబ్జా చేసి ఇతరులకు అమ్మేది నిజం కాదని ప్రశ్నించారు. మొన్న జరిగిన కుట్టు మిషన్ల పంపిణీ వ్యవహారంలో నిరుపేదలకు ఇవ్వకుండా మీ పార్టీ నాయకులకు ఇచ్చుకున్నారని ప్రజలే అర్హులే మిమ్మల్ని హెచ్చరిస్తున్నారని, దాన్ని అప్పించుకునే దానికోసం మాపై మీరు ఆరోపణలు చేస్తున్నారని ఇది సరికాదు అని హెచ్చరించారు. మీకు దమ్ముంటే నిరుపేదలకు ప్రభుత్వ పథకాలు ఇచ్చి చూపాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పరమేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ నజీబ్, మాజీ ఎంపీటీసీ ముజామిల్, పట్టణ పార్టీ అధ్యక్షులు నగేష్ సేట్ తదితరులు ఉన్నారు.

# 5వ తెలంగాణ పోలీస్ స్పోర్ట్స్ మీట్‌లో బ్యాడ్మింటన్‌లో

# సంగారెడ్డి జిల్లాకు బంగారు పతకం

**సంగారెడ్డి జిల్లా.తెలంగాణ మాజీర న్యూస్..**

బంగారు పతకం సాధించిన హెడ్ కానిస్టేబుల్ ఈ.డి. సంజీవ్‌ను అభినందించిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్సంగారెడ్డి జిల్లా సురక్ష ప్రతినిధి: తెలంగాణ పోలీస్ అకాడమీ, హైదరాబాద్‌లో జరిగిన 5వ తెలంగాణ పోలీస్ స్పోర్ట్స్ మీట్‌లో భాగంగా నిర్వహించిన బ్యాడ్మింటన్ పోటీల్లో సంగారెడ్డి జిల్లాకు చెందిన హెడ్ కానిస్టేబుల్ ఈ.డి. సంజీవ్ బంగారు పతకం సాధించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్ బంగారు పతకం సాధించిన హెడ్ కానిస్టేబుల్ ఈ.డి. సంజీవ్‌ను అభినందించారు. క్రీడల్లో ప్రతిభ కనబరచడం ద్వారా సంగారెడ్డి జిల్లా పోలీస్ శాఖకు గౌరవం తీసుకురావడం అభినందనీయమని పేర్కొన్నారు. పోలీసు సిబ్బంది విధి నిర్వహణతో పాటు క్రీడల్లోనూ ప్రతిభను కనబరుస్తూ, జిల్లా పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావాలని ఎస్పీ ఆకాంక్షించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని సంజీవ్‌ను ప్రోత్సహించారు.

# జిల్లాకు బంగారు పతకం రావడం గర్వకారణం

## బంగారు పతకం సాధించిన హెడ్ కానిస్టేబుల్ ఈ.డి. సంజీవ్

### అభినందించిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్

**సంగారెడ్డి, తెలంగాణ మంజీరా న్యూస్ :**

తెలంగాణ పోలీస్ అకాడమీ, హైదరాబాద్‌లో జరిగిన 5వ తెలంగాణ పోలీస్ స్పోర్ట్స్ మీట్‌లో భాగంగా నిర్వహించిన బ్యాడ్మింటన్ పోటీల్లో సంగారెడ్డి జిల్లాకు చెందిన హెడ్ కానిస్టేబుల్ ఈ.డి. సంజీవ్ బంగారు పతకం సాధించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ బంగారు పతకం సాధించిన హెడ్ కానిస్టేబుల్ ఈ.డి. సంజీవ్‌ను అభినందించారు. క్రీడల్లో ప్రతిభ కనబరచడం ద్వారా పోలీసు శాఖకు గౌరవం తీసుకురావడం అభినందనీయమని పేర్కొన్నారు. పోలీసు సిబ్బంది విధి నిర్వహణతో పాటు క్రీడల్లోనూ ప్రతిభను కనబరుస్తూ, జిల్లా పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావాలని ఎస్పీ ఆకాంక్షించారు. భవిష్యత్ లో మరిన్ని విజయాలు సాధించాలని సంజీవ్‌ను ప్రోత్సహించారు.

# ఈనెల 4న మధ్యాహ్నం కరీంనగర్ కు అమిత్ షా రాక

## బండి సంజయ్ తో కలిసి ప్రతిమ మెడికల్ కాలేజీ సిల్వర్ జూబ్లీ వేడుకలకు హాజరుకానున్న అమిత్ షా- ప్రతిమ డీమ్డ్ యూనివర్శిటీ బిల్డింగ్ పనులకు శంకుస్థాపన చేయనున్న అమిత్ షా-అమిత్ షా పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన బండి సంజయ్‌లి-నగర పోలీస్ కమిషనర్, ప్రతిమ యాజమాన్యంవెళతారు

కరీంనగర్ ప్రతిమ మెడికల్ కళాశాలను ప్రారంభించి 25 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఈనెల 4న నిర్వహించే సిల్వర్ జూబ్లీ వేడుకలకు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా హాజరుకానున్నారు. ఈ సందర్భంగా ప్రతిమ డీమ్డ్ యూనివర్శిటీ భవన నిర్మాణ పనులకు అమిత్ షా చేతుల మీదుగా శంకుస్థాపన చేయనున్నారు. ఈ నేపథ్యంలో అమిత్ షా పర్యటన, కళాశాలలో ఏర్పాట్లను పరిశీలించేందుకు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఈరోజు మధ్యాహ్నం కరీంనగర్ ప్రతిమ మెడికల్ కళాశాలకు వచ్చారు. నగర పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, నగర మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, బీజేపీ జిల్లా అధ్యక్షులు సాయిని మల్లేశం, ప్రతిమ కళాశాల యాజమాన్యం బోయినపల్లి శ్రీనివాసరావు, చెన్నమనేని వికాస్ రావు, కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావులతో కలిసి హెలిప్యాడ్ వద్దకు చేరుకున్నారు. ప్రతిమ కళాశాల అంతా కలియ దిరిగారు. పైలాన్ ఆవిష్కరణ, డీమ్డ్ వర్శిటీ పైలాన్ స్టోన్, ఫోటో ఎగ్జిబిషన్ పరిసరాలతోపాటు విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించేందుకు ఏర్పాటు చేసిన సభా స్థలాన్ని కూడా బండి సంజయ్ పరిశీలించారు. అనంతరం కేంద్ర మంత్రి బండి సంజయ్ మీడియాతో మాట్లాడుతూ ప్రతిమ మెడికల్ కాలేజీ ప్రారంభ సమయంలో నాటి కేంద్ర హోంమంత్రి ఎల్ కే అద్వానీ, నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, నాటి కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి సీహెచ్.విద్యాసాగర్ రావు చేతుల మీదుగా కాలేజీ భవనాన్ని ప్రారంభించారని గుర్తు చేశారు. ఈనెల 4న జరగబోయే ప్రతిమ మెడికల్ కాలేజీ సిల్వర్ జూబ్లీ వేడుకలకు కేంద్ర హోంశాఖ మంత్రి హాజరు కాబోతుండటం సంతోషంగా ఉందన్నారు. "అమిత్ షా పర్యటనలో భాగంగా ప్రతిమ వర్శిటీ సిల్వర్ జూబ్లీ వేడుకల నేపథ్యంలో పైలాన్ ఆవిష్కరిస్తారు. అట్లాగే డీమ్డ్ యూనివర్శిటీ బిల్డింగ్ పనులకు శంకుస్థాపన చేస్తారు. ఫోటో ఎగ్జిబిషన్ ను ప్రారంభిస్తారు. అనంతరం విద్యార్థులతో కలిసి నిర్వహించే సభలో పాల్గొని ప్రసంగిస్తారు"అని తెలిపారు. లిఅమిత్ షా పర్యటన షెడ్యూల్ వివరాలు...లికేంద్ర హోంశాఖ సహాయ మంత్రి అమిత్ షా ఈనెల 3న రాత్రి 9 గంటలకు హైదరాబాద్ లోని బేగంపేట విమానాశ్రయానికి చేరుకుంటారు. అక్కడి నుండి నేరుగా బేగంపేటలోని గ్రాండ్ కాకతీయ హోటల్ లో బస చేస్తారు. మరుసటి రోజు ఉదయం 11 గంటలకు బేగంపేట నుండి హెలికాప్టర్ లో మెదక్ జిల్లా తూప్రాన్ చేరుకుంటారు. అక్కడ సబర్ డెయిరీ ప్రొడక్ట్స్ మిల్క్ ప్లాంట్ పనుల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారు. స్థానిక ఊర్జా ఇండస్ట్రియల్ పార్క్ లో లంచ్ చేస్తారు. మధ్యాహ్నం 2 గంటలకు తూప్రాన్ నుండి హెలికాప్టర్ లో బయలుదేరి కరీంనగర్ లోని ప్రతిమ మెడికల్ కళాశాల వద్దకు చేరుకుంటారు. మెడికల్ కాలేజీ సిల్వర్ జూబ్లీ వేడుకల్లో పాల్గొంటారు. సాయంత్రం 4.30 గంటలకు తిరిగి హెలికాప్టర్ లో హైదరాబాద్ బయలుదేరి వెళతారు.